క్లుప్తంగా

చురుగ్గా రహదారి డైవర్షన్ పనులు



పనులు చేపడుతున్న ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది

నరసన్నపేట: జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్డు నుంచి నరసన్నపేట టౌన్ లోనికి వచ్చేందుకు మార్కెట్ కమిటీ వద్ద రోడ్డు డైవర్షన్ పనులు చేపడుతున్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు డైవర్షన్ పనులు బుధవారం చేపట్టారు. డ్రైనేజీని మరింత పటిష్టంగా నిర్మించి దానిపై నుంచి వాహనాలు వెళ్లేందుకు వీలుగా నిర్మాణ పనులు చేపడుతున్నామని ఇంజినీరింగ్ ప్రతినిధి బ్రిజేందర్ తెలిపారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



తక్షణసాయం అందజేస్తున్న జెడ్పీటీసీ నాగేశ్వరరావు

సరుబుజ్జిలి: మండలంలోని కొత్తకోట గ్రామానికి చెందిన గండివలస సంజీవరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా తక్షణ సహాయం రూ. 10 వేలను జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు బుధవారం అందించారు. పంచాయతీ కార్యదర్శి సౌజన్య, గ్రామ వలంటీర్ డోల గోవిందరావు ఉన్నారు.

నేడు బడ్జెట్ సమావేశం

ఆమదాలవలస రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఎం.రేణుక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు హాజరుకావాలన్నారు.

నిత్యనారాయణసేవ విస్తరణ



వృద్ధురాలికి భోజన ప్యాకెట్‌ను అందిస్తున్న సత్యసాయి భక్తులు

పొందూరు: తోలాపిలో నిత్యనారాయణసేవను కింతలి, కనిమెట్ట, ఖాజీపేట, దళ్లవలస, అల్మాజీపేట గ్రామాలకు బుధవారం నుంచి విస్తరించారు. ప్రతీరోజు 85 మంది నిరుపేదలు, వృద్ధులకు భోజన ప్యాకెట్లను అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవాసమితి శ్రీకాకుళం జోనల్ కన్వీనర్ రూ.20 వేలు విరాళం జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు, కన్వీనర్ శ్రీహరికి అందించారు. సత్యసాయి సేవాసమితి జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ సూర రామచంద్రరావు, స్కిల్ డెవలప్‌మెంట్ ఇంచార్జి బోయిన నరసింహమూర్తి, తోలాపి నిత్యనారాయణ సేవ ప్రెసిడెంట్ మురపాక వాసుబాబు, భారతీరమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వాండ్రాయిలో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట: మండలంలోని వాండ్రాయి గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ విశ్వేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరుకావాలన్నారు.

రేపటి నుంచి వివేకానంద జయంత్యుత్సవాలు

నరసన్నపేట: సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 6 తేదీ (శుక్రవారం) నుంచి స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రతినిధి బార్ల వేణుగోపాలరావు బుధవారం తెలిపారు. 6న ఉర్లాం షిర్డీ సాయి మందిరంలో వారోత్సవాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. 7న టెక్కలి యోగా కేంద్రం, 8న సోంపేటలో చౌడేశ్వరి దేవాంగ కల్యాణ మండపం, రాగోలు షిర్డీ సాయి మందిరాల్లో, 9న కాశీబుగ్గ కన్యాకా పరమేశ్వరి దేవాలయంలో, 10న ఎచ్చెర్ల శివాలయ ప్రాంగణంలో, 12న నరసన్నపేట డిగ్రీ కళాశాల ప్రాగణంలో గల వివేకానంద విగ్రహం వద్ద సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గ్రామ సభలో పనుల గుర్తింపు

ఎల్.ఎన్.పేట: గ్రామ సభలో గుర్తించిన పనులు చేపట్టేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతుందని చిన్నకొల్లివలస (మోదుగువలస) పునరావాస కాలనీ సర్పంచ్ రెడ్డి రామారావు అన్నారు. బుధవారం జరిగిన గ్రామ సభలో పాల్గొన్న ఆయన భవిష్యత్‌లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను గ్రామ సభలో తెలియజేశారు. గ్రామ సభలకు ఉన్న విలువను ప్రతీ వార్డు సభ్యుడు గుర్తించి, వార్డుల్లో చేపట్టాల్సిన పనులను తెలియజేయాలన్నారు. ఈ మేరకు ఆయా పనులకు సంబంధించిన తీర్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నవరత్నాలతో సంక్షేమ పాలన
- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ:

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, ఇదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండలం కేంద్రంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతీ పేదవాడికి పెన్షన్ అందజేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు పండించే ధాన్యం దళారీల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధికి సంబంధించిన బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. ఇళ్ల నిర్మించుకోడానికి స్థలం మంజూరు చేయాలని పలువురు స్పీకర్‌ను కోరారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసినా బిల్లులు అందలేదని స్పీకర్ దృష్టికి తెచ్చారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, స్థానిక సర్పంచ్ ఎ.అనురాధ, వైస్‌ఎంపీపీలు కరణం కృష్ణమూర్తి నాయుడు, బుడుమూరు సూర్యారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, వైస్ సర్పంచ్ తొత్తడి కృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



బూర్జ గ్రామంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పథకాలతో సంక్షేమానికి బాట..

హిరమండలం: అమ్మా బాగున్నారా, ఏం పెద్దాయనా కుశలమేనా, పింఛన్లు, పథకాలు సక్రమంగా అందుతున్నాయా అంటూ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. మండలంలోని మర్రిగూడ సచివాలయం పరిధిలోని గేసరిగూడ, చీడిమానుగూడ, జన్నడ గూడ, పొల్లంగూడ, ఎగువగూడ, పెద్దగూడ, బలదగూడ, పాండ్రమానుగూడ, గొలుసుమానుగూడ, దబ్బగూడ, బంగారుగూడ, గుర్రాలమెట్ట, గిరిజన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం మూడున్నరేళ్లుగా అమలు చేసిన పథకాలను వివరించారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇంటిముంగిటకే అందిస్తున్నారన్నారు. ప్రజలందరూ సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మీసాల వెంకటరామకృష్ణ, సర్పంచ్ సవర నందిని, వి.సురేష్ ఎంపీటీసీ సవర శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు జి.తిరుపతిరావు వి.బాలరాజు, నక్క ఆనందరావు, టి.మురళీకృష్ణ, ఈగల చిన్నారావు, టి.మురళి, సచివాలయ కన్వీనర్లు మాసయ్య, సవర సీత, గోపాలం తదితరులు పాల్గొన్నారు.



హిరమండలం: గిరిజన మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ట్యాబ్‌ల అందజేత

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల (బ్రిడ్జి స్కూల్)లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులను కొదూరు సర్పంచ్ పనుకు నాగమణి బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత అందిస్తుందన్నారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానందిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ వట్టి అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ నాగమణి

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ఎల్.ఎన్.పేట: సంక్రాంతి సమీపిస్తున్నందున ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాద్ సిబ్బందికి సూచించారు. మండలంలోని మోదుగువవలస పునరావాస కాలనీలో ఉన్న రైతు భరోసా (ధాన్యం కొనుగోలు) కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. రైతులు వద్దకు వెళ్లి నాణ్యమైన ధాన్యం సిద్ధం చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఒక్కొక్క కొనుగోలు కేంద్రంలో గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది ఉంటున్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా.. తన దృష్టికి తీసుకుని వస్తే పైఅధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు ఉన్నారు.

పింఛన్ల పంపిణీ



నరసన్నపేట: పింఛన్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ అవ్వ రవీంద్రరెడ్డి

నరసన్నపేట: మండలంలోని గొట్టిపల్లి పంచాయతీలో కొత్తగా మంజూరైన 12 మందికి పింఛన్లను సర్పంచ్ అవ్వ రవీంద్రరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఇప్పటికే 146 మందికి పింఛన్లు వస్తున్నాయన్నారు. పంచాయతీ కార్యదర్శి చైతన్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కొత్తూరు: పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బోర సింహాద్రినాయుడు

కొత్తూరు: మండలంలోని గురండిలో పింఛన్లను సర్పంచ్ బోర సింహాద్రినాయుడు బుధవారం పంపిణీ చేశారు. గ్రామ వలంటీర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు రాఘవ, దేవదాసు, సునీత, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజారావు, సిబ్బంది పాల్గొన్నారు.

సొంత నిధులతో సోలార్ లైట్లు



బూర్జ: మండలంలోని నీలాదేవిపురంలో రోటరీ క్లబ్ సభ్యుడు జొన్నల గడ్డ సూర్యనారాయణ సొంత నిధులు రూ.45 వేలతో సోలార్ లైట్లు వేయించారు. గాంధీ మెమోరియల్ యూత్ అధ్యక్షుడు మజ్జి నర్సింగరావు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయంతో బుధవారం లైట్లు ఏర్పాటు చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తూరు: ఆంధ్రప్రదేశ్ సర్వేయర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కొత్తూరు తాలూక–2023 క్యాలెండర్‌ను కొత్తూరులో కొత్తూరు, ఎల్.ఎన్.పేట, హిరమండలం మండలాల తహసీల్దార్‌లు పి.బాల, సూర్యనారాయణ, మురళీమోహన్ బుధవారం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు అల్లు తిరుపతిరావు, కార్యదర్శి మిన్నారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడారు. సర్వేయర్‌ల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు ప్రవీణ్, సహకార్యదర్శి మహేష్, కోశాధికారి సాయితేజ, సభ్యులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్‌లు, సంఘం ప్రతినిధులు

నిరుపేదలకు సాయం చేయండి



మాట్లాడుతున్న ఆర్‌ఎంపీల మండల అధ్యక్షుడు గణేష్ ప్రధాన్

మెళియాపుట్టి: మండలంలోని గ్రామీణ వైద్యులు నిరుపేదలకు వైద్యం చేయడంలో మానవత్వం చూపాలని ఆర్‌ఎంపీల మండల అధ్యక్షుడు గణేష్ ప్రధాన్ అన్నారు. బుధవారం పట్టుపురంలో నిర్వహించిన గ్రామీణ వైద్యుల సమావేశంలో మట్లాడారు. వైద్యం చేస్తున్న ప్రతీఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న అనుమతి పత్రాలను పొంది ఉండాలన్నారు. వైద్య సేవలను పారదర్శకంగా నిర్వహించాలని, వీలున్న మేరకు రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వైద్యం అందించాలన్నారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి పంపించాలన్నారు. ఉపాధ్యక్షుడు మోహనరావు, తామాడ భాస్కరరావు, కొత్తకోట రాము పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కొత్తూరు: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కొత్తూరు సీఐ వేణుగోపాలరావు, ఎస్ఐ మురపాక గోవింద అన్నారు. మండలంలోని ఓండ్రుజోల గ్రామంలో ఓండ్రుజోల యూత్ పేరుతో నిర్వహిస్తున్న డివిజినల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపించాలన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. టోర్నీలో 52 జట్లు తలబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



మాట్లాడుతున్న సీఐ వేణుగోపాలరావు

రెవెన్యూ సిబ్బందికి శిక్షణ

పాతపట్నం: భూముల రీ సర్వేలో సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏఓ రాజమోహన్ అన్నారు. పాతపట్నం తహసీల్దార్ కార్యాలయంలో పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట మండలాల సర్వేయర్లు, వీర్వోలకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూముల రీసర్వే వేగవంతం అవుతుందన్నారు. పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట తహసీల్దార్‌లు రవిచంద్ర, సరోజిని, ప్రవల్లికాప్రియ, డీటీ ప్రసాదరావు పాల్గొన్నారు.

కొత్తూరు: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూమి హక్కు భూ రక్ష సమగ్ర భూ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రీ సర్వే డీటీలకు ఎల్.ఎన్.పేట, హిరమండలం, కొత్తూరు తహసీల్దార్‌లు సత్యనారాయణ, మురళీమోహన్, పి.బాల ఆదేశించారు. కొత్తూరులో బుధవారం కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బందికి భూముల రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. రీ సర్వేలో ఎదురవుతున్న సమస్యలు, అనుభవాలను పలువురు సర్వేయర్‌లు, వీఆర్వోలు వివరించారు. వీఆర్వో గిరీష్ కుమార్ పట్నాయక్ పాల్గొన్నారు.

సీనియర్ నాయకుడు కణితి తవుడు మృతి

- అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణదాస్, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



కణితి తవుడు (ఫైల్)

పోలాకి: మండలంలోని ఉరజాం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కణితి తవుడు (82) బుధవారం వేకువజామున తన స్వగృహంలో మృతి చెందారు. తవుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నా రు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, ఉరజాం సర్పంచ్ గా, పోలాకి పీఏసీఎస్‌కు దశాబ్దకాలం ఉపాధ్యక్షుడి గా సేవలందించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా విలువలకు కట్టుబడిన నాయకునిగా ఆయనకు మంచిపేరు ఉంది. ఈయనకు భార్య, నలుగురు కుమారులు, ముగ్గరు కుమార్తెలున్నారు. సోదరుడు కణితి కృష్ణారావు ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ పోలాకి మండల అధ్యక్షుడిగా, కుమారుడు సత్తిబా బు సర్పంచ్‌గా, మరదలు కొండమ్మ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా, కోడలు కొండమ్మ జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలిగా ఉన్నారు. ఉరజాంలో జరిగిన తవుడు అంత్యక్రియల్లో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ప్రము ఖ వైద్యులు దుంపల హరిప్రసాద్, బలగ మురళీతోపాటు అనేక మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణదాస్, పేరాడ తిలక్, తదితరులు

పెరటి కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం

నరసన్నపేట: పెరటి కోళ్ల పెంపకంతో స్వయం శక్తి సంఘాలకు చెందిన మహిళలకు అదనపు ఆదాయం లభించనుందని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో 50 యూనిట్ల కోళ్లను స్వయం శక్తి సంఘాల మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఏపీ కొండలరావు మాట్లాడుతూ ఒక్కో యూనిట్ ఖరీదు రూ.4 వేలని, ఒక్కో యూనిట్‌లో 11 కోళ్లు ఉంటాయన్నారు. మూడు పుంజులు, 8 పెట్టలు ఉంటాయన్నారు. వీటితో పాటు 20 కేజీల కోళ్ల మేత పంపిణీ చేస్తున్నామన్నారు. కోళ్లకు వ్యాక్సినేషన్ చేస్తున్నామని తెలిపారు. జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, లైవ్‌స్టాక్ డీపీఎం సన్యాసినాయుడు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చింతు శ్రీదేవి పాల్గొన్నారు.



కోళ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఉపాధి కోర్సులకు ఉచిత శిక్షణ

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కోర్సులపై ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నామని, ఆసక్తి ఉన్నవారు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ పి.లత, స్కిల్‌డవలప్‌మెంట్ ప్రతినిధి సాయి శ్రీనివాస్ బుధవారం కోరారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు జనవరి 7వ తేదీలోగా తమ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ 99499 00672 నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.

పాతపట్నంలో..

పాతపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా ఉపాధి శిక్షణ కోర్సులు ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు బుధవారం తెలిపారు. ఈ నెల 7న అభ్యర్థులకు స్కీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అకౌంట్ ఎగ్జిక్యూటీవ్, హోమ్ హెల్త్ ఎయిడ్ ట్రైనీ కోర్సులు ఉంటాయన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. 7న అభ్యర్థులు సర్టిఫికెట్లతో హాజరు కావాలని, వివరాలకు హబ్ కోఆర్డినేటర్ ఫోన్ 95532 92734ను సంప్రదించాలని కోరారు.

గ్రామాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం

సరుబుజ్జిలి: గ్రామాల అభివృద్ధిలో ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని సింధువాడ పంచాయతీ సర్పంచ్ గోవిందు కామేశ్వరి తెలిపారు. మండలంలో ఆదర్శ పంచాయతీగా ప్రభుత్వం గుర్తించిన సింధువాడ సచివాలయంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ముందుగా బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. గ్రామంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీరు, సాగునీటి లభ్యత వంటి అంశాలపై జల్ జీవన్ మిషన్ సీఈఓ చల్ల కృష్ణ ప్రజలకు వివరించారు. వైస్ ఎంపీపీ జి. వి.శివానందమూర్తి, సర్పంచ్ కామేశ్వరిని అధికారులు సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు మందపల్లి రామకృష్ణారావు, ప్రభుత్వ జూనియర్ కళాశా ల ఎన్ఎస్ఎస్ పీఓ దుగ్గివలస రాంప్రసాదు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలి

నరసన్నపేట: శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేవరకూ ప్రయత్నాలు చేస్తూనే ఉంటామని ఏపీ శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలిమహంతి ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం నరసన్నపేటకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. దివంగత నేత వైఎస్సార్ శిష్టకరణాలను బీసీ జాబితాలో చేర్చి చాలా కాలం అయిందన్నారు. ప్రస్తుతం ఓబీసీలో చేర్చాలనే తమ విజ్ఞప్తిని పరిగణలోనికి తీసుకోవడంలో జాప్యం అవుతుందన్నారు. తమ ప్రయత్నాలు మరింత ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శిష్టకరణాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. జీవీఎల్ సూచనల మేరకు ఫిబ్రవరిలో ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రిని కలవనున్నట్లు తెలిపారు. శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ, స్థానిక శిష్టకరణ సంఘ ప్రతినిధులు డీవీ రఘు, ఎస్.ప్రభాకరరావు, బి.మోహనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ఆర్థిక లావాదేవీలపై అవగాహన

ఆమదాలవలస రూరల్: బ్యాంకుల ద్వారా జరిపే ఆర్థిక లావాదేవీలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఆర్థిక అక్షరాస్యత సీఎఫ్ఎల్ ఇన్‌చార్జి సి.హెచ్.వెంకటేష్ అన్నారు. మండలంలో గాజులకొల్లివలసలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కుటుంబంలో ఉన్న సభ్యులు పొదుపు చేయడం వల్ల భవిష్యత్‌లో అవసరాలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. బ్యాంకుల్లో ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏటీఎం కార్డు వినియోగాలు, డిజిటల్ మోసాల గురించి వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మొండేటి కూర్మారావు, గ్రామ వలంటీర్ సత్యవతి, భారతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

సారవకోట: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.లావణ్య సూచించారు. బుధవారం మండలంలోని సవరబొంతు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. చదువుపై దృష్టి సారించాలన్నారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

పాతపట్నం: క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ అన్నారు. పాతపట్నం మార్కెట్ యార్డు మైదానంలో నార్వల్ కబడ్డీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళా కబడ్డీ లీగ్ పోటీలను బుధవారం వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, క్రీడల నిర్వాహకురాలు హతియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. 5న ఫైనల్ ఉంటుందని నిర్వాహకుడు సింహాచలం తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పనుకు మోహన్, గురాడి అప్పన్న, శ్రీధర్, కృష్ణారావు, రాజు, నేతాజీ, రాము, వెంకటరమణ, పీడీలు శివ, సుబ్బారావు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మహిళా కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ ప్రదీప్

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

ఆమదాలవలస రూరల్: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ అన్నారు. మండలంలో గాజులకొల్లివలసలో వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో ఎ.ఆర్.బ్యాకరీ, ద్వితీయ స్థానంలో గాజులకొల్లివలస, తృతీయ స్థానంలో చిమలవలస జట్లు నిలవడంతో బహుమతులు పంపిణీ చేశారు.



బహుమతులు అందజేస్తున్న సువ్వారి గాంధీ

అంధులకు మార్గదర్శి బ్రెయిలీ



నరసన్నపేట: మాట్లాడుతున్న ఎంఈఓ శాంతారావు



హిరమండలం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ రాంబాబు

నరసన్నపేట/పొందూరు/హిరమండలం/కొత్తూరు: మండల కేంద్రాల్లోని భవిత కేంద్రాల్లో లూయిస్ బ్రెయిలీ జయంతిని బుధవారం నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటాలకు నరసన్నపేట ఎంఈఓ శాంతారావు, పొందూరు ఎంఈఓ పీవీ రామరాజు, హిరమండలం ఎంఈఓ కె.రాంబాబు, కొత్తూరు ఎంఈఓ బోయిన శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంధులు చదువుకునేందుకు బ్రెయిలీ లిపి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ఆటలు, నృత్య, పాటలు,చి త్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి బహువతులు అందజేశారు. ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కొత్తూరు: విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎంఈఓ శ్రీధర్